తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
ఆదివారం
26 జనవరి 2025
పేజీలు : 08
Follow :








# ఓటు హక్కు విలువైనది

## రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 25 (జనంసాక్షి):**
ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు చాలా విలువైనదని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు కావాలని పిలుపునిచ్చారు .జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అతి విలువైనదని, 18 సంవత్సరములు నిండిన ప్రతి వ్యక్తి ఓటరుగా నమోదు కావాలని, ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించబడే ఎన్నికల్లో నామినేషన్ ప్రారంభం నుండి ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ప్రతి దశలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి పకడ్బందీగా పనిచేస్తుందని, మన దేశంలో పూర్తి పారదర్శకతతో జరిగే ఎన్నికల ప్రక్రియ ప్రపంచానికే ఆదర్శంగా నిలిచిందని అన్నారు. మనదేశం మానవ హక్కుల పరిరక్షణలో, అభివృద్ధిలో చైతన్యమై అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలిచిందని అన్నారు. ఓటు అనేది పౌరుడి హక్కు మాత్రమే కాదు, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తివంతమైన ఆయుధమని, ప్రతి పౌరుడు ప్రాథమిక బాధ్యతగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, దేశ భవిష్యత్తులో తాను కూడా భాగస్వామ్యం కావాలని అన్నారు. భారత దేశ పౌరులమైన మేము ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో మన దేశ ప్రజాస్వామ్య సాంప్రదాయాలను, స్వేచ్ఛాయుత నిష్పక్షపాత ప్రశాంతి ఎన్నికల వైభవాన్ని నిలబెడతామని మతం కులం వర్గం భాష ఎటువంటి ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా ఓటు చేస్తామని' వివిధ శాఖల అధికారులు, సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, జిల్లా గ్రామీణాభివృద్ధి పిడి మరియు స్వీప్ నోడల్ అధికారి శ్రీలత, అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు, ఎన్.సి.సి. విద్యార్థులు, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు



Government of Telangana

Statement of Encumbrance on Property (EC)

Statement of Encumbrance on Agricultural land with Survey number 145 2/1/1/3 in village of Jilled Mandal of Jilled Chowdergudem District Rangareddy .

| S. No. | Description of property (Survey number, Extent, PPB number) | Transaction date | Name of parties Executants (Ex)/ Claimant (CL) | Nature of Deed/ Transaction ID/ Original Survey No/ Original Extent/ Transacted extent/ Market Value | Tahsildar office/ Document Number/year |
|---|---|---|---|---|---|
| 1 | Pattadar Name : Khata No : 60369 Survey No : 145 2/1/1/3 Extent (Ac. Gts) : 0.0400 Passbook No : T05050061014 | | (KATIKE AKRAM) (Pattadar) (KATIKE AKRAM) (Applicant) | Converted to Nonagriculture land With transaction No. : 2400002975 Original survey No - 145 2/1/1/2 Original Extent (Ac. Gts) - 0.0400 Transacted Extent (Ac. Gts) - 0.0400 Market Value - | Tahsildar & Jt. Sub Registrar Office Name - Jilled Chowdergudem |

# శిఖం భూమికి నాలా కన్వర్షన్ క్యాన్సల్

## స్పందించిన తాహాశిల్దార్




**షాద్ నగర్ (జనంసాక్షి) :** రంగారెడ్డి జిల్లా జిల్లేఢ్ చౌదర్ గూడ మండల కేంద్రంలో సాక్షాత్తు తాహాశిల్దార్ కార్యాలయానికి ఆనుకొని ఉన్న శిఖం (చెరువు) భూమి సర్వే నెంబర్ 145లో ఓ వ్యక్తికి నాలా కన్వర్షన్ చేశారు అయితే యదేచ్ఛగా శిఖం భూమి నాలా కన్వర్షన్ అంటూ జనంసాక్షి వరుస కథనాలను ప్రచురించింది. దీంతో స్పందించిన మండల తాహాసిల్దార్ జగదీశ్వర్ నాలా కన్వర్షను క్యాన్సల్ చేసినట్లు ఆ శిఖం భూమిని తమ స్వాధీనంలో ఉన్నట్లు తెలిపారు.

# ఊరేళ్ళ గ్రామాన్ని మున్సిపల్‌లో కలుపొద్దు

## అవసరమైతే ఆమరణ నిరాహారదీక్షకు దిగుతాం



➤ మెయిన్‌లో...

# జర్నలిస్టుల ముసుగులో వసూళ్లకు పాల్పడితే చర్యలు తీసుకోవాలి

- ఏసీపీ ని కోరిన కూకట్‌పల్లి ప్రెస్ క్లబ్
- బోర్ల వద్ద, సామాన్యులను ఇబ్బందులకు గురిచేయొద్దు
- డబ్బులు డిమాండ్ చేస్తే ఫిర్యాదులు చేయండి



➤ మెయిన్‌లో...



# నిరుపేదలకు వరం సీఎం సహాయనిధి

5

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

# విద్యార్థులకు సహాయం

## విద్యార్థులకు షూ పంపిణీ చేసిన నందరం అశోక్ యాదవ్



**షాద్ నగర్ జనవరి 25 (జనంసాక్షి):**
పాఠశాలలో చదువుకునే పెద విద్యార్థులకు సహాయం చెయ్యడం అదృష్టంగా భావిస్తున్నానని బీఆర్ఎస్ పార్టీ యువనేత నందారం అశోక్ యాదవ్ అన్నారు ఫరూక్ నగర్ మండలం చటాన్ పల్లి పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులందరికీ షూ పంపిణీ చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ మనోహర్ హాజరై మాట్లాడారు. చిన్నారి విద్యార్థుల చదువులకు దాతలు సహకరించడం ద్వారా వారి వ్యాపారంకు, రాజకీయ జీవితాలకు మేలు జరుగుతుందని తెలిపారు. నందారం అశోక్ యాదవ్ ఈ పాఠశాల విద్యార్థులకు గతంలో కూడా టై, బెల్ట్, డ్రెస్ ను ఉచితంగా అందజేశారని ఎంఈఓ గుర్తు చేశారు ఒక్కొక్కరు ఒక్కో విధంగా సహకరిస్తున్నారని, ఎంతో సంతోషంగా ఉందని కొనియాడారు.

**విద్యార్థుల బంగారు భవిష్యత్తు తరగతి గదుల్లో తీర్చిదిద్దబడుతుంది..**
1986 జాతీయ విద్యా కమిషన్ సిఫారసుల మేరకు విద్యార్థుల బంగారు భవిష్యత్తు తరగతి గదిలో తీర్చిదిద్దబడుతుందని, అందుకు అనుగుణంగా ఉపాధ్యాయులు తమ విధులను సక్రమంగా నిర్వర్తిస్తే దాతగా తాము పేద విద్యార్థుల చదువుకే ఎల్లప్పుడూ సహకరిస్తూనే ఉంటామని షూ పంపిణీ దాత, బిఆర్ఎస్ పార్టీ యువ నేత నందారం

➤ మిగతా 5లో..

# నాలుగు సంవత్సరాల కాలంలో ఎన్నో ఒడిదుడులు

- ఒక సంవత్సర కాలంలో అభివృద్ధి పనులతో సంతృప్తి
- మున్సిపల్ చైర్ పర్సన్ తాటికొండ స్వప్న పరిమళ్



**తాండూరు జనవరి25( జనంసాక్షి) :** గడిచిన నాలుగు సంవత్సరాల కాలంలో ఎన్నో ఒడిదుడుకుల మధ్య రాజకీయ అనుభవం నేర్చుకున్నానని మున్సిపల్ చైర్ పర్సన్ తాటికొండ సప్న పరిమల్ పేర్కొన్నారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో చివరి కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. రు.3 కోట్ల 84 లక్షల రూపాయలతో నిర్వహించిన కౌన్సిల్ సమావేశం ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మనోహ ర్ రెడ్డి హాజరయ్యారు. కౌన్సిల్ సమావేశం అనంతరం మున్సి పల్ చైర్ పర్సన్ స్వప్న పరిమల్ మీడియాతో మాట్లాడుతూ ఐదు సంవత్స రాల పదవి కాలంలో రెండు సంవత్సరాలు కరోనాకే కాలం గడిచిపోయిందని తెలిపారు. మరో రెండు సంవత్సరాలు వర్గ పోరుతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నానని వెల్లడించారు. మిగిలిన ఒక సంవత్సరం మాత్రం అభివృద్ధికి కేటాయించడం జరిగిందని తెలిపారు. తాను చైర్ పర్సన్ ఎంపికైనప్పటి నుంచి నాలుగు సంవత్స రాలు తనకు రాజకీయ అనుభవం నేర్పిందన్నారు. ఒక సంవత్సరం అభివృద్ధి పనులతో సంతృప్తి పడ్డానని చిరునవ్వుతో సమాధానం చెప్పారు. 38 అంశాలలో మూడు అంశాలను తొలగించడం బాధాకరంగా ఉందన్నారు. కార్మికుల అంశం 21ని తొలగించడం బాధాకరంగా ఉందన్నారు. అమృత్ 2.0 కింద 27 కోట్లు నిధులు మంజూరు అయ్యాయని మంజూరైన నిధులను ప్రజల కోసం నీటి సమస్యలు తీర్చేందుకు ఉపయోగిస్తున్నట్లు వెల్లడించారు. పట్టణంలో మూడు వాటర్ ట్యాంకులను ఏర్పాటు చేయడంతో పాటు 7 లక్షల నల్ల కలెక్షన్లను ఇవ్వనున్నట్లుగా తెలిపారు. అదేవిధంగా ప్రతిపక్ష నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ కౌన్సిల్లో బిఆర్ఎస్ కౌన్సిలర్ల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ కౌన్సిలర్లు తమ ఉనికిని చాటుకునేందుకే మీడియా ముందు ఫోజులు ఇస్తూ ఆవేశానికి లోనై మాట్లాడారని తెలిపారు. ప్రతి ఒక్క కౌన్సిలర్ కు సమావేశంలో సమయాన్ని కేటాయించడం జరిగిందని వారి విజ్ఞప్తితోనే అంశాలను కూడా తొలగించడం జరిగిందన్నారు. మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ని కూడా బిఆర్ఎస్ కౌన్సిలర్ల తీరుతోనే ఓడిపోయారని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ కొంతమంది కౌన్సిలర్లు తనపై చేసిన వ్యాఖ్యలపై తీవ్రంగా మండిపడ్డారు. కేసులు ఎక్కడ అవుతాయని భయపడి కొంతమంది పార్టీ మారారని, అంగన్వాడి, ప్రాథమిక పాఠశాలలకు వెళ్లి అక్కడ ఉన్న టీచర్లను ఇబ్బందులు పెట్టిన వారికి ఉసురు తగులుతుందని, ఓ కౌన్సిలర్ ని ఉద్దేశించి మాట్లాడడం జరిగిందని పేర్కొన్నారు.చైర్పర్సన్ గా ఐదు సంవత్సరాల పదవీకాదానికి గాను సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రత్నమాల ప్రభాకర్ గౌడ్ తదితరులు ఉన్నారు.



# విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

### డిఎస్పీ బాలకృష్ణారెడ్డి

**తాండూరు జనవరి 25 (జనం సాక్షి) :** ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల కు డిఎస్పీ బాలకృష్ణారెడ్డి ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. శనివారం డీఎస్పీ బాలకృష్ణారెడ్డి ఆధ్వ ర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాలు సందర్భంగా విద్యార్థులకు ట్రాఫిక్ పై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ ట్రాఫిక్ రూల్స్ ను పాటిస్తే ప్రమాదాలను నివారించ వచ్చని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు వ్యతిరేకిస్తే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పట్టణ సిఐ జి .తోష్ కుమార్ మరియు కళాశాల ప్రిన్సిపల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఆహ్వానం

### తహశీల్దార్ బి.విజయ్ కుమార్



**కొడంగల్, జనవరి 25 (జనం సాక్షి):**
గణతంత్ర దినోత్సవమును పురస్కరించుకోని ఆదివారం ఉదయం 08.30 నిమిషాలకు కొడంగల్ తహసిల్దార్ కార్యల యంలో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమము ఏర్పాటు చేయటం జరుగుతుంది కావున జాతీయ పతాకా విష్కరణలో అధికారులు, అనధికారులు, పట్టణ ప్రముఖులు మరియు ప్రజా ప్రతినిధులు సకాలంలో హాజరై జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమమును జయప్రదం చేయగలరని కొడంగల్ తహసిల్దార్ బి.విజయ్ కుమార్ కోరారు.

# ఓటరు చైతన్యంతోనే సురాజ్యం సాధ్యం






- ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటర్లే కీలకం
- యువ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు పర్యాద రామకృష్ణ

**తాండూరు జనవరి 25( జనం సాక్షి) :**
జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం తాండూరు పట్టణంలో యువ జాగృతి మరియు శాలివాహన డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఓటరు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సంద ర్భంగా యువ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు పర్యాద రామకృష్ణ మాట్లాడుతూ గ్రామం నుంచి పట్టణం వరకు ప్రతి స్థాయిలో ఓటర్లు ఉంటారు.వారు నిస్వార్ధంగా మంచి నాయకునికి ఓటు వేసినప్పుడే మన దేశంఅభివృద్ధి చెందుతుంద న్నారు. అప్పుడే రాజ్యాంగ ఫలాలు కూడా ప్రతి ఒక్కరికి అందుతాయని అప్పుడే ప్రతి ఒక్కరూ అభివృద్ధి చెందుతారు. ప్రజలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని తెలియజేశారు. ఓటర్లు కుల మత వర్గ ప్రాంత భేదాలు లేకుండా ఎలాంటి ప్రలోభావాలకు గురికాకుండా ఓటు వేయాలని, ఒక మనిషి ఒక ఓటు ఒక ఓటు ఒక విలువ అని తెలియజేశారు. కళాశాల అధ్యాపకులు మాట్లాడుతూ మార్పు అనేది మీ నుండి ప్రారంభం కావాలని, మీరు మీ గ్రామంలో మీ పట్టణంలో మరింత మందికి ఓటు యొక్క విలువలు తెలియచేయాలని, ఓటును నోటుకు అమ్ముకోవద్దని నిస్వార్థమైన ఓటర్ల నుంచే నిస్వార్థమైన నాయకులు వస్తారని ఓటు విలువ గురించి మీ కుటుంబ సభ్యులకు తెలియజేయాలని కోరారు. ఈ సమాజంలో అమ్ముడు పోని ఓటర్లు తయారు కావాలని, అప్పుడే మన గ్రామం లేదా దేశం అభివృద్ధి చెందుతుందని, దేశ నిర్మాణంలో దేశ అభివృద్ధిలో ఓటర్ల కీలకం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శాలివాహన డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శరత్ కుమార్, అకాడమిక్ డైరెక్టర్ సిద్ధి లింగయ్య, బసంత్ కుమార్, కళాశాల అధ్యాపకులు హన్మంత్ రెడ్డి,వెంకట్,సరితా, యువ జాగృతి సభ్యులు శివకుమార్, తాంద్ర నరేష్ ,తదితరులు పాల్గొన్నారు.

# తలకొండపల్లిలో జాతీయ ఓటర్ దినోత్సవం



**తలకొండపల్లి జనవరి25(జనంసాక్షి):**
జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం తలకొండపల్లి మండలంలో ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రంలో పాఠశాలల విద్యార్థులు, యువకులు, నాయకులతో కలిసి ర్యాలీ నిర్వహించి ఓటు హక్కుపై అవగాహన కలిగించారు. మండలం లోని పోలింగ్ బూతుల వద్ద ముగ్గులు వేసి ఓటు ప్రత్యేకతను చాటారు.అనంతరం ఓటు ప్రత్యేకతను చాటుతూ ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ నాగార్జున, ఎంపీడీవో శ్రీకాంత్, బిఎల్ఓలు వివిధ పార్టీల నాయకులు, మోహన్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ అజీమ్, ఆవంచ నరసింహారెడ్డి, యాదగిరి, అనిల్, రవీందర్ యాదవ్, శ్రీను, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## తారానగర్‌లో జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం



**శేరిలింగంపల్లి, జనవరి 25 (జనంసాక్షి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం తారా నగర్ పరిధిలో శేరిలింగంపల్లి సర్కిల్ జిహెచ్ ఎంసి అధికారులు శనివారం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. తారానగర్ సాయిబాబా ఆలయం సమీపంలో గత కొన్ని రోజులుగా పారిశుద్ధ సమస్యలు తలెత్తుతున్న విషయాన్ని స్థానికులు సర్కిల్ వైద్య ఆరోగ్య అధికారి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకొని రాగా ఆయన స్పందిస్తూ శనివారం శానిటేషన్ అధికారులు సిబ్బందిని పంపించి సాయిబాబా ఆలయం పరిసర ప్రాంతాలలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించి ఆ ప్రాంతంలో నెలకొన్న సమస్యకు పరిష్కారం చూపించారు. శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలో తప్పకుండా శానిటేషన్ విభాగానికి ప్రాధాన్యతతో పాటు అంతే స్థాయిలో బాధ్యత కూడా ఉంటుందని, పారిశుద్ధ సమస్య తలెత్తినప్పుడు తప్పకుండా తమ దృష్టికి తీసుకొని వస్తే ఆ సమస్యల పరిష్కారానికి నిజాయితీగా కృషి చేస్తామని వైద్య ఆరోగ్య అధికారి శ్రీనివాస్ రెడ్డి సందర్భంగా తెలియజే శారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఫీల్డ్ అసిస్టెంట్ నాగేశప్ప, పరిశుద్ధ విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణకు అత్యధిక నిధులు కేటాయించిన కేంద్ర ప్రభుత్వం

- అమృత్ 2.0 కింద తాండూర్ మున్సిపాలిటీ 27 కోట్లు కేంద్ర ప్రభుత్వం మంజూరు
- రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగురవేస్తాం
- 24వ వార్డు కౌన్సిలర్ సాహు శ్రీలత లక్ష్మీకాంత్



**తాండూరు జనవరి 25 (జనం సాక్షి) :** అత్యధిక నిధులు కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు కేటాయించడం హర్షనీయమని 24వ వార్డు కౌన్సిలర్ సాహు శ్రీలత లక్ష్మీకాంత్ పేర్కొన్నారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో చివరి సమావేశం నిర్వహించిన అనంతరం భారతీయ జనతా పార్టీ కౌన్సిలర్లు మాట్లాడుతూ అభివృద్ధిభి ఎప్పుడైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతోనే జరుగుతుందన్నారు. ముందుగా ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. కంది బోర్డ్ లేదా కందికి మద్దతు ధర తీసుకొచ్చే ప్రయత్నం చేస్తానని చెప్పడం తో తాండూర్ పట్టణ ప్రజలందరిని కూడా ప్రజలందరి తరఫును కూడా ధన్యవాదాలు తెలిపారు. 2020 సంవత్సరం నుంచి 2025 వరకు మున్సిపల్ పరిధిలో జరిగిన పనులన్నీ కూడా 60 శాతంపైగా పనులన్నీ 14 మరియు 15 ఫైనాన్స్ ద్వారానే పనులను చేపట్టడం జరిగిందన్నారు. అమృత్ 2.0 ద్వారా 27 కోట్ల నిధులను తాండూర్ మున్సిపాలిటీకి రావడం జరిగిందని తెలిపారు. అత్యధిక నిధులు కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు కేటాయించడం హర్షనీయ మైనటువంటి విషయమన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ మున్సిపల్ చైర్మన్ కైవసం చేసుకుని మరింత అత్యధిక నిధులతో తాండూర్ ని అభివృద్ధి చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. మమ్మల్ని గెలిపించిన వాడు ప్రజలందరికీ కూడా భారతీయ జనతా పార్టీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమం లో భారతీయ జనతా పార్టీ కౌన్సిలర్లు అంతారం లలిత, లావణ్య, బాలప్ప ,తదితరులు ఉన్నారు.

## ఆరోగ్యకరమైన జీవితం సమిష్టితత్వం, క్రీడాస్ఫూర్తిని పెంచుతుంది

**ది ఈవెంట్ సంస్థ వ్యవస్థాపకుడు కుమార్ తాండూరి**



**మొయినాబాద్,జనవరి 25(జనం సాక్షి):** ఆరోగ్యకరమైన జీవితం సమిష్టితత్వం క్రీడాస్ఫూర్తిని పెంచుకునేందుకు కుటుంబాల మధ్య సత్సంబంధాలు పెంచుకోవాలని ది ఈవెంట్ సంస్థ వ్యవస్థాపకుడు కుమార్ తాండూరి పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని అమ్మాపూర్లో గల ఓ క్రికెట్ గ్రౌండ్లో నగరంలోని ప్రముఖ అపార్ట్మెంట్లలో ఉండే వారికి వివిధ రకాల క్రీడాపోటీలను ది ఈవెంట్ సంస్థ వ్యవస్థాపకుడు కుమార్ తాండూరి ఆధ్వర్యంలో ప్రారంభించారు. నగరంలోని అన్ని ప్రముఖ గెజిటెడ్ కుటుంబాలతో కలిసి రాధే అనే ఐటీ కంపెనీ అనుసంధానంతో క్రీడల పోటీలను నిర్వహిస్తున్నారు. ఈ క్రీడల పోటీలను దాదాపు 14 జట్టులు పాల్గొనగా ప్రతి శని, ఆదివారాల్లో వీకెండ్ రోజుల్లో పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా శనివారం సాఫ్ట్వేర్ ఉద్యోగులైన క్రీడాకారులను ఎంపిక చేసి మొదటగా ప్రారంభిస్తున్నామని అన్నారు. ఈ పోటీలు దాదాపు మార్చి చివరి వారం వరకు కొనసాగనున్నట్లు సూచించారు. క్రీడలు ఆడడం వలన ఆరోగ్యకరమైన జీవితాన్ని అందించడమే ముఖ్య ఉద్దేశమన్నారు. జీవితం ఆరోగ్యకరంగా ఉండాలంటే నేటి ప్రపంచ కాలంలో ప్రతి మానవుడికి యోగా, క్రీడలు, వ్యాయామం ఎంతో అవసరమైందని తెలిపారు. ముఖ్యంగా నగరంలో ఉండే గెజిటెడ్ కమ్యూనిటీలలో ఉండే వారందరూ ఏకతాటిపైకి తీసుకువచ్చి కుటుంబ సభ్యులందరూ కలిసిమెలిసి ఉండేందుకే ఈ క్రీడా స్ఫూర్తిని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. క్రీడలలో ప్రముఖ ఐటీ కంపెనీలకు చెందిన ఉద్యోగులు వారి తల్లిదండ్రులు పాల్గొనడం వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో వివిధ ఐటీ కంపెనీల ప్రముఖులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు సైకిల్స్ పంపిణీ





**బొంరాస్ పేట,జనవరి 25,(జనం సాక్షి):** దుద్యాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దుద్యాల పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన పేద విద్యార్థులకు ఉచిత సైకిల్స్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా యూత్ ఫర్ సేవా స్టేట్ స్టేట్ వారి సహకారంతో 35 మందికి టెన్త్ క్లాస్ విద్యార్థినీ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ మరియు 15 మంది విద్యార్థులకు సైకిళ్లు,సైన్స్ ల్యాబ్ మెటీరియల్, జీవ, భౌతిక, రసాయన శాస్త్రాలకు సంబంధించిన పరికరాలను కమిటి సభ్యులు భరద్వాజ్,హరీష్ ,భార్గవి, వీణ, యూత్ ఫర్ సేవా స్వరూప, వెంకటేష్, సతీష్, విశాల్, పుండరీకాక్ష అందించడం జరిగింది.ఈ సందర్భంగా విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి రవీందర్ గౌడ్,జిల్లా కోశాధికారి గౌరారం గోపాల్ గార్లు మాట్లాడుతూ గత 12 సంవత్సరాల నుంచి ఎంతోమంది పేద విద్యార్థుల పోటీపరీక్షల కొరకు ఎన్ఎంఎం స్టడీ మెటీరియల్, 10వ తరగతి విద్యార్థులకు పరీక్షా సన్నద్ధం కొరకు స్టడీ మెటీరియల్ను అందిస్తూ మంచి ఉత్తీర్ణత సాధించడానికి దోహదపడతాయని విద్యార్థిని విద్యార్థులందరూ శ్రద్ధగా వీటికి ఉపయోగించుకొని మంచి ఫలితాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. దూర ప్రాంతాలను నుంచి పాఠశాలలకు వస్తున్న విద్యార్థులకు సైకిల్లు అందించడం వలన సమయాన్ని పొదుపు చేసుకోవడమే కాకుండా వారి శారీరక శ్రమను తగ్గించుకోవడం జరుగుతుంది పొదుపు చేసుకోవడమే కాకుండా వారి శారీరక శ్రమను తగ్గించుకోవడం దీనివలన ఆరోగ్యాలు మెరుగుపరడమే కాకుండా పాఠశాలలకు ప్రార్థన సమయానికి రావడం సాయంత్రం వేళలో ఇంటికి త్వరగా చేరుకోవడానికి దోహదపడతాయని వీటి ద్వారా విద్యార్థులు చదువుకోడానికి అధిక సమయం చదువుకోవడానికి వెచ్చించే అవకాశం ఉందని తెలియజేశారు. దానికి తోడుగా విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో నమోదును పెంచడానికి మరియు డ్రాప్ పౌడర్ తగ్గించడానికి ఉపయోగపడుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి విజయరామరావు,పాఠశాల ఉపాధ్యాయులు ముకుందా రెడ్డి, యుటిఎఫ్ అధ్యక్షులు మల్లప్ప, రాములు,సుధాకర్ , శ్రీనివాస్, రవి నాయక్ ,సాలిబాయి,రాములు, సుధాకర్ రావు, శ్రీనివాస్, రవి నాయక్, మాధవి, నవీన, రమేష్, అభయ్ కుమార్, విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ స్థాయిలో రాణించాలి : కొండ విజయ్ కుమార్

**శేరిలింగంపల్లి, జనవరి 25 (జనంసాక్షి) :** జనవరి 31 నుండి ఫిబ్రవరి 3 వరకు కేరళలో నిర్వహించే జాతీయ మాస్టర్స్ పోటీల్లో రంగారెడ్డి జిల్లా మాస్టర్స్ సత్తా చాటాలని రంగారెడ్డి జిల్లామాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కొండ విజయ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు జాతీయ మాస్టర్స్ పోటీల్లో పాల్గొనున్న రంగారెడ్డి జిల్లా మాస్టర్స్ కి శనివారం చందానగర్ సర్కిల్ పరిధి పిజెఆర్ స్టేడియంలో తన చేతుల మీదగా ట్రాక్ సూట్లను అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కొండ విజయ్ మాట్లాడుతూ కేరళ రాష్ట్రంలో నిర్వహించనున్న జాతీయ మాస్టర్స్ పోటీలలో తమ జిల్లానుండి 23 మంది మాస్టర్స్(12 మహిళలు, 11 పురుషులు) పాల్గొననున్నట్లు తెలిపారు. ఈనెల 5వ తేదీన నిర్వహించిన రాష్ట్ర మాస్టర్స్ పోటీల్లో రంగారెడ్డి జిల్లా మాస్టర్స్ 100 మెడల్స్ సాధించి 2వ స్థానంలో నిలవడం జరిగిందని, అదే స్ఫూర్తితో జాతీయ స్థాయిలోసైతం రాణించడం ఖాయమని కొండా విజయ్ కుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నూనె సురేందర్, కోశాధికారి స్వాతి, శివలీల రెడ్డి, నాగలక్ష్మి, శైలజ, శ్వేత, ఏసురత్నం, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు చాలా విలువైంది

- జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ
- ఘనంగా వివేకానంద కాలేజీలో ఓటర్ దినోత్సవ వేడుకలు



**కుల్కచర్ల, జనవరి 25 (జనం సాక్షి):** మండల కేంద్రంలోని వివేకనంద కళాశాలలో శనివారం విద్యార్థులు జాతీయ ఓటరు దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం విద్యార్థులచే రెవెన్యూ శాఖ సిబ్బంది ఓటరు దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ మురళీధర్ మాట్లాడుతూ..ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు చాలా విలువైందని, ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. కులమతాలకు, డబ్బులకు, భయభ్రాంతులకు గురికాకుండా తమ ఓటు హక్కు వినియోగించుకోని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రాములు,ఆర్ఐ ఖాజమియా, రెవెన్యూ సిబ్బంది పావని, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి



**తాహసిల్దార్ బి.విజయ్ కుమార్**

కొడంగల్, జనవరి25( జనం సాక్షి): ప్రజాస్వామ్యానికి మూలస్తంభం ఓటని భారతదేశ పౌరులుగా ఓటరుగా ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని కొడంగల్ తాహసిల్దార్ బి.విజయకుమార్ పేర్కొన్నారు.జనవరి 25 జాతీయ ఓటర్ల దినోత్సవం లో భాగంగా నేను కచ్చితంగా ఓటు వేస్తాను అనే నినాదంతో భారత ప్రభుత్వం ఓటర్లకి అవగాహన కల్పించేందుకు జాతీయ ఓటర్ల దినోత్సవం జరుపు కుంటారని తెలిపారు. కొడంగల్ పట్టణ కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో,బాలికల ఉన్నంత పాఠశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించు కొని విద్యార్థులకు ఓటు హక్కు అవగాహన కలిగి ఉండాలని విద్యార్థులతో భారతదేశ పౌరులమయిన మేము, ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో, మనదేశ ప్రజాస్వామ్య సాంప్రదాయాలను, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల ప్రాభవాన్ని నిలబెడతామనీ, మతం, జాతి, కులం, వర్గం, భాష లేదా ఎటువంటి ఒత్తిడులకు ప్రభావితం కాకుండా ప్రతీ ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేస్తామని ఇందుమూలంగా ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ బి.విజయకుమార్, ఎంపీడీవో ఉష్యశ్రీ, ఎంఈఓ వెంకట్ రాంరెడ్డి, డిప్యూటీ తాహసిల్దార్లు అనిత, శ్రీనివాస్, ఆర్ఐ రాఘవేందర్, రెవెన్యూ సిబ్బంది వీరేశం,గోపాల్, రాజ్ కుమార్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ పార్టీ నియోజకవర్గం జనరల్ బాడీ మీటింగ్‌ను విజయవంతం చేయాలి

**సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య**



**చేవెళ్ల, జనవరి 25 (జనంసాక్షి) :** భారత కమ్యూనిస్టు పార్టీ నియోజకవర్గం జనరల్ బాడీ మీటింగ్ ను విజయవంతం చేయాలని సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. శనివారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో ఆర్అండ్ బి గెస్ట్ హౌస్ లో నియోజకవర్గం ఇన్చార్జి కే రామస్వామి అధ్యక్షతనలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య హాజరై మాట్లాడుతూ…ఈనెల 28వ తేదీన చేవెళ్లలోని కేజీఆర్ గార్డెన్ లో చేవెళ్ల నియోజకవర్గం జనరల్ బాడీ సమావేశం ఉంటుందని ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు గారు హాజరు అవుతున్నారని తెలిపారు. పార్టీ శ్రేణులు అభిమానులు కార్యకర్తలు ప్రజాసంఘాల నాయకులు కార్మికులు కర్షకులు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జనరల్ బాడీ సమావేశంలో విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా పాలన వచ్చి సంవత్సర కాలం గడిసిపోయిన 6 గ్యారంటీలు అమలు కావడంలేదని రెండు గ్యారెంటీలు మాత్రమే అమలు అవుతున్నట్టుగా ఉన్నదని ప్రజలు రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని గ్రామాలలో మౌలిక సదుపాయాలు లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలంగాణ ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రజలకు కావలసిన మౌలిక సదుపాయాలను వెంటనే కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కాంగ్రెస్ ప్రభుత్వము ఎన్నికల హామీలలో రైతు భరోసా కేంద్ర ఎకరానికి 15 వేల రూపాయలు ఇస్తామని ఇప్పుడు మాట మార్చి ఎకరాకు 12000 మాత్రమే ఇస్తామనడం ఎంతవరకు సమంజసం అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఏఐకేస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ప్రభులింగం, చేవెళ్ల మండల కార్యదర్శి ఎం సత్తిరెడ్డి, మొయినాబాద్ మండల కార్యదర్శి కే శ్రీనివాస్, శంకర్ పల్లి మండల కార్యదర్శి సుధీర్, షాబాద్ మండల కార్యదర్శి ఎన్ జంగయ్య, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ, బికేఎంయు జిల్లా అధ్యక్షులు జే అంజయ్య, ఎన్ఎఫ్ఐ డబ్ల్యు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల, చేవెళ్ల మండల సహాయ కార్యదర్శి ఎండి మక్బుల్, మండల అధ్యక్షుడు శివ శ్యామ్ పాల్గొన్నారు.

# ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**బిజెపి జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి**



**తుర్కయంజాల్ జనవరి 25 (జనం సాక్షి) :** ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి అన్నారు. శనివారం నూతనంగా బీజేపీ తుర్కయంజాల్ మున్సిపాలిటీ అధ్యక్షుడిగా ఎలిమినేటి నర్సింహారెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఏర్పాటు చేసిన సభలో ముఖ్య అతిథిగా హాజరై బొక్క నర్సింహారెడ్డి మాట్లాడుతూ దేశంలో ప్రధాని మోదీ సర్కార్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అట్టడుగుస్థాయికి చేరవేసేందుకు కృషి చేయాలన్నారు. బీజేపీలో పనిచేసే నాయకులకు ఎప్పుడూ గుర్తింపు ఉంటుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండగట్టాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన ఒకప్పుడు రజాకాల్లో పాలన గుర్తొస్తుందని అన్నారు. బలహీనవర్గాల నుంచి వచ్చిన మోదీని ప్రధానిని చేసిన ఘనత బీజేపీదని పునరుద్ఘాటించారు. పార్లమెంట్ ఎన్నికల్లో తుర్కయంజాల్ మున్సిపాలిటీలో బీజేపీకి మెజార్టీ ఓట్లు వచ్చాయని, నూతన కార్యవర్గం కష్టపడి పనిచేసి వచ్చే ఎన్నికల్లో పార్టీని అధికారంలోకి తేవాలని పిలుపునిచ్చారు. పార్టీలో కష్టపడ్డ వారికి తగిన గుర్తింపు లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు పోరెడ్డి అర్జున్‌రెడ్డి, పోరెడ్డి నర్సింహారెడ్డి, కొత్త రాంరెడ్డి, బచ్చిగళ్ల రమేష్, కందాల బలదేవరెడ్డి, కొంద్రు పురుషోత్తం, పలుస శ్రవణ్‌గౌడ్, సానెం అర్జున్ రెడ్డి, బందారి రణధీర్‌రెడ్డి, గుండ కృష్ణ, దార వెంకటేశ్, నందగిరి సురేష్, తదితరులు పాల్గొన్నారు.



# ఇంజపూర్ ప్రభుత్వ పాఠశాలలో నూతన భవనం ప్రారంభం

**ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**

**తుర్కయంజాల్ జనవరి 25 (జనం సాక్షి) :** విద్యార్థుల జీవితం మారాలంటే విద్య తోటే సాధ్యమవుతుందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. శనివారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి ఇంజాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల నూతనంగా నిర్మించిన భవనాన్ని మల్‌రెడ్డి రంగారెడ్డి ప్రారంభించారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన సభకు ముఖ్యఅతిథిగా హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంజాపూర్ ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేసింది తానేనన్నారు. విద్యార్థుల సౌకర్యార్థం మరిన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. గత ప్రభుత్వం, ప్రభుత్వ భూములు అమ్ముకొని కోట్లకు దండుకున్నారని, కనీసం పేద ప్రజలు పట్టించుకునే పాపనుపోలేదని అన్నారు. రాష్ట్రంలో అర్హులందరికీ రేషన్ కార్డులు, రైతు భరోసా, పెన్షన్లు అర్హులందరికీ అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అనురాధ రాంరెడ్డి, వైస్ చైర్ పర్సన్ గుండ్లపల్లి హరితధన్‌రాజ్‌గౌడ్, కౌన్సిలర్లు బొక్క రవీందర్‌రెడ్డి, బొక్క శ్రీలత గౌతమ్‌రెడ్డి, కోషిక ఐలయ్య, నాయకులు మేతరి దర్శన్,కొంతం వెంకటరెడ్డి, బొక్క వంశీధర్‌రెడ్డి, మల్లెల దేవేందర్, మహమ్మద్ గౌస్, డా.రాగ్యానాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, టీచర్లు పాల్గొన్నారు.

# ఆలయాల అభివృద్ధికి అందరం కృషి చేసుకుందాం

- **తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోత్కుపల్లి కృష్ణారెడ్డి**



**మొయినాబాద్,జనవరి 25(జనం సాక్షి):** దేవాలయాల అభివృద్ధితోనే మానవుడికి మానశాంతి, ప్రశాంతత లభిస్తుందని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కేతిరెడ్డిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మోత్కుపల్లి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని కేతిరెడ్డిపల్లి గ్రామంలో మైసమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి తనవంతుగా కృషితో దేవాలయ నిర్మాణ అభివృద్ధికి మూడు లక్షల రూపాయలను విరాళంగా ఆలయ కమిటీ వారికి అందజేశారు. ఈ సందర్భంగా కేతిరెడ్డిపల్లిలో నిర్మిస్తున్న మైసమ్మ తల్లి నూతన ఆలయం ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో మానవుడికి మనశాంతి, ప్రశాంతత ఎంతో అవసరమన్నారు. ఈ మనశాంతి, ప్రశాంతత ముఖ్యంగా దేవాలయాల్లోనే లభిస్తుందని సూచించారు. గ్రామాల్లోని దేవాలయాలను అభివృద్ధి చేసుకోని మానవుడి మనుగడకు ప్రశాంతత లభించే విధంగా అందరం కృషి చేసుకుందామని తెలిపారు. కేతిరెడ్డిపల్లి గ్రామంలో నిర్మిస్తున్న మైసమ్మ తల్లి దేవాలయం ఎంతో అభివృద్ధిలో ఉందని పేర్కొన్నారు. తమ వంతు కృషిగానే దేవాలయానికి మూడు లక్షల రూపాయలను విరాళంగా అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు దారెడ్డి కృష్ణారెడ్డి, వడ్ల వెంకటయ్య, బసవారెడ్డి, సుమన్, ప్రశాంత్రెడ్డి, గోడుగు యాదయ్య, మల్లేష్, రెడ్డిమోనీ యాదయ్య, కృష్ణ, బుచ్చిరెడ్డి, రాజశేఖర్రెడ్డి, పల్లె అంజయ్య, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికి ఓటరు నమోదు చేసుకోవాలి

**చేవెళ్ల తహశీల్దార్ కృష్ణయ్య క్రిష్ణయ్య**



**చేవెళ్ల, జనవరి 25 (జనంసాక్షి)** 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికి ఓటరు నమోదు చేసుకోవాలని, దేశ భవిష్యత్తు ఓటర్ల చేతుల్లో ఉన్నదని, ప్రతి ఒక్కరు తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని చేవెళ్ల తహశీల్దార్ క్రిష్ణయ్య పేర్కొన్నారు. జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం రెవెన్యూ, పోలీస్, విద్యా శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి సీనియర్ సిటిజన్లను తహశీల్దార్ క్రిష్ణయ్య, సీఐ భూపాల్ శ్రీధర్, మండల విద్యాధికారి పురందాస్ పూలమాలలు వేసి శాలువతో సన్మానించారు. విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికి ఓటరు నమోదు చేయించి, ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఓటు అనేది పౌరుని హక్కు మాత్రమే కాదు. దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తివంతమైన ఆయుధమని అన్నారు. ప్రతి ఒక్కరూ తప్పకుండా ఓటు వేయాలని పేర్కొన్నారు. నేటి విద్యార్థులే రేపటి పౌరులు, అందుకే వారిలో ఓటు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించడం జరిగిందని, ప్రతి పౌరుడి బాధ్యతలో ప్రధానమైనది ఓటరుగా నమోదు కావడం. ఓటు హక్కును వినియోగించుకోవడమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, భాజపా చేవెళ్ల మండల అధ్యక్షులు అత్తేల్లి అనంత్ రెడ్డి, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ స్ఫూర్తితో మహనీయుల ఆశయాలు సాధిద్దాం

**మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నం**




**మొయినాబాద్: జనవరి25 (జనం సాక్షి) :** రాజ్యాంగ స్ఫూర్తితో మహనీయుల ఆశయాలు సాధిద్దామని చేవెళ్ల మాజీ శాసనసభ్యుడు కేఎస్ రత్నం పేర్కొన్నారు. రాజ్యాంగం రచించి 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా శనివారం భారతీయ జనతా యువమోర్చా చేవెళ్ల అసెంబ్లీ కన్వీనర్ దారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో గౌరవ సంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని మండల పరిధిలోని సంక్షేమ గురుకుల పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే రత్నం మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ పూలమాలతో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నం మాట్లాడుతూ మహనీయుల జీవితాలు మనం స్ఫూర్తిగా తీసుకొని మానవతా విలువలు పెంపొందించుకోవాలి అని అంబేద్కర్ యొక్క జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిల్లలకు సూచించారు. బిజెపి ప్రభుత్వం అంబేద్కర్ భారతరత్న ఇచ్చి గౌరవించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కంజర్ల ప్రకాష్, లక్ష్మీపతి యాదవ్, బీజేపీ కౌన్సిల్ మెంబర్ మాధవరెడ్డి, తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలకు కార్యాలయాలు ముస్తాబు

**బొంరాస్ పేట, జనవరి 25 (జనం సాక్షి):** 75వ గణతంత్ర దినోత్సవం వేడుకలకు మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు కార్యాలయాలు ముస్తాబయ్యాయి. శనివారం ఆయా పాఠశాలలో చివరి రోజు ఆటల పోటీలో ముగిశాయి. ఆదివారం ఉదయం ఆయా ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్నారు.





# ఆదిభట్ల మున్సిపాలిటీలో విస్తృతంగా పర్యటించిన మర్రి నిరంజన్ రెడ్డి





**ఇబ్రహీంపట్నం, జనవరి 25 (జనం సాక్షి)** ఆదిభట్ల మున్సిపాలిటీలోని అన్ని వార్డులలో 5 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు అదేవిధంగా పనులు పూర్తయిన వాటికి స్థానిక కౌన్సిలర్లతో కలిసి ప్రారంభోత్సవాలు చేసిన ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి అనంతరం మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి అధ్యక్షతన సాధారణ సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా 15 కోట్ల రూపాయల నిధులతో వివిధ అభివృద్ధి పనులకు ఏకగ్రీవంగా తీర్మానం చేసి ఆమోదించారు, దశలవారీగా ఈ యొక్క పనులు చేపట్టాలని మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి సూచించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ మున్సిపల్ పాలకవర్గానికి వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. చైర్మన్, వైస్ చైర్మన్, కోఆప్షన్ నెంబర్ మరియు కౌన్సిలర్లకు శాలువాతో ఘనంగా సత్కరించి మెమొంటోలను అందజేశారు.

ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కామన్న యాదగిరి మరియు కౌన్సిలర్లు, కోఆప్షన్ మెంబర్, వివిధ శాఖల అధికారులు, కార్యాలయ సిబ్బంది, మున్సిపాలిటీ సిబ్బంది, పారిశుద్ధ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# నాందార్ పూర్ ప్రభుత్వ పాఠశాలకు స్టేట్ స్ట్రీట్, యూత్ ఫర్ సేవా చేయూత

**బొంరాస్ పేట, జనవరి 25 (జనం సాక్షి):** మండల పరిధిలోని నాందార్ పూర్ గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలకు శనివారం స్టేట్ స్ట్రీట్ ,యూత్ ఫర్ సేవా సహకారంతో పాఠశాలకు రూ. ఆరు లక్షల విలువచేసే ఆర్వో వాటర్ ప్లాంట్, డిజిటల్ టీవీ, విద్యార్థులు ఆడుకునే జారుడు బల్ల ఉయ్యాలా అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి, డిప్యూటీ డిఎంహెచ్వో రవీందర్ యాదవ్, కొడంగల్,బొంరాస్ పేట విద్యాధికారులు రాంరెడ్డి, హరిలాల్, స్ట్రీట్ స్టేట్స్, యూత్ ఫర్ సేవా సభ్యులు హరీష్ ,భరద్వాజ, స్వరూప, వెంకటేష్, సతీష్, పుండరీకాక్ష, తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి రవీందర్ గౌడ్, చౌదర్పల్లి క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు రవీందర్ గౌడ్, పిఎసిఎస్ అధ్యక్షులు జయకృష్ణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింలు గౌడ్, ఉపాధ్యాయ



సంఘాల అధ్యక్షులు అనిల్ కుమార్ ,బకారం మల్లయ్య ,బకారం చంద్రశేఖర్, గౌరారం గోపాల్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామయ్య ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పేదలందరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు

- **ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేరుస్తుంది**
- **కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వరికుప్పల సుదాకర్**



**యాచారం, జనవరి25( జనం సాక్షి) :** రాష్ట్రంలోని పేదల సంక్షేమమే ఎజెండాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం పని చేస్తున్నదని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వరికుప్పల సుదాకర్ అన్నారు. ఈ సందర్భంగా యాచారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ, ప్రజాపాలన గ్రామ సభలకు విశేష స్పందన లభించిందనీ అన్నారు. గత పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో పేదలకు కనీసం రేషన్ కార్డులు, ఒక ఇల్లు కూడా ఇచ్చిన దాఖలు లేవు, ప్రజా ప్రభుత్వంలో పేదలందరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. అర్హులు ఎవరైనా గతంలో దరఖాస్తు చేసుకోకున్నా, ఏదేని కారణం వల్ల జాబితాలో వారి పేర్లు రాకపోయినా ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. మరోసారి దరఖాస్తులు గ్రామ పంచాయతీ కార్యాలయంలో అందజేయవచ్చని పేర్కొన్నారు.

# ప్రగతిశీల మహిళా సంఘం తెలంగాణ రాష్ట్ర నూతన కమిటీ ఎన్నిక

**హయత్ నగర్, జనవరి 25 (జనం సాక్షి)** మంచిర్యాల పట్టణం లోని సుచిత్ర కన్వెన్షన్ లో శుక్రవారం నిర్వహించిన ఐక్యత సభలో ప్రగతిశీల మహిళా సంఘం ( పిఓడబ్ల్యు) తెలంగాణ రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ ఐక్యతా సభకు ముఖ్య అతిథులుగా పిఓడబ్ల్యు జాతీయ నాయకులు జీ ఝాన్సీ , సంధ్య లు హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రగతిశీల మహిళా సంఘం ఆశయాల కోసం లక్ష సాధన కోసం పని చేయడంలో నూతనంగా ఎన్నికైన సభ్యులు ఉక్కు సంకల్పంతో పని చెయ్యాలని, మహిళలపై కొనసాగుతున్న హింసను నివారించడానికి బలమైన మహిళా ఉద్యమాలు నిర్వహించాలని వారు అన్నారు. దేశంలో మహిళల పైన దాడి చేస్తున్న మతోన్మాదానికి, ఫాసిజానికి వ్యతిరేకంగా మహిళలను చైతన్యపరిచి పోరాటాల్లోకి కదిలించాలని వారు అన్నారు. రాష్ట్రంలో మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలను విస్మరిస్తుందని, గ్రామాలలో బెల్ట్ షాపుల నియంత్రణకు, మద్యం, మాదకద్రవ్యాలు నిర్మూలనకు పి ఓ డబ్ల్యు ఆధ్వర్యంలో పోరాడాలని వారు పిలుపునిచ్చారు. పిఓడబ్ల్యూ తెలంగాణ రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షురాలు జి అనసూయ ప్రధాన కార్యదర్శి అందే మంగ ఉపాధ్యక్షులు పి.సరిత, ఎం.జ్యోతి, కె.జ్యోతి, ఊకే పద్మ , ఆదిలక్ష్మి కార్యదర్శులు ఆర్.సీత, వై.గీత, హరిత, నరసమ్మ, భారతి కోశాధికారి జానకి, 24 మంది సభ్యులతో నూతన కమిటీని ఎన్నుకున్నారు.





# విద్యార్థులకు సహాయం

అశోక్ యాదవ్ స్పష్టం చేశారు.

వెనుకబడిన స్కూలును దాతల సహకారంతో ముందుకు తీసుకెళ్తున్నామని, పిల్లల్లో క్రమశిక్షణ, చదువులో క్వాలిటీ, ఆటపాటల్లో చటాన్ పల్లి పాఠశాల విద్యార్థులు ప్రత్యేక గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. ఏ స్కూల్ కి లేని సహకారం ఈ స్కూల్ కు గ్రామ పెద్దల సహకారం మరువలేనిదని వివరించారు.

తల్లిదండ్రులు పేరు నిలబెట్టాలంటే విద్యార్థులు బాగా చదువుకోవాలని, ప్రైవేటు స్కూలుకు ధీటుగా విద్యార్థులు రాణించాలని సూచించారు. ప్రతి ఒక్కరు కూడా పార్టీలకతీతంగా పేద పిల్లల చదువుకు సహకరిస్తే వారు ఒక స్థాయి నుంచి మరో స్థాయికి ఎదిగేందుకు ఆస్కారం ఉంటుందని అభిప్రాయపడ్డారు. ప్రైవేట్ పాఠశాలల పిల్లలను గమనించి ఈ పిల్లలు బాధపడకుండా ఉండేందుకు ముందుకు రావడం జరుగుతుందని అన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ఉండేందుకు ఈ పాఠశాలను ప్రోత్సహిస్తున్నామని, ఎంఈఓ మనోహర్ విజ్ఞప్తి మేరకు ఈ పాఠశాల గోడలకు పెయింటింగ్ వేయడానికి తాను ముందుకు వస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మావతి, ఉపాధ్యాయులు కళావతి, భాగ్యలక్ష్మి, కౌన్సిలర్ ఆలోనిపల్లి శ్రీనివాస్ గౌడ్, గ్రామ పెద్దలు పాండురంగారెడ్డి, కృష్ణారెడ్డి, శంకర్, పేపర్ శివ,జంగయ్య, పాలది శ్రీను, జంగారెడ్డి, బాలయ్య, సుదర్శన్, అహ్మద్, కృషయ్య, మాల మహేష్, ప్రేమ్ కుమార్, నాని, చరణ్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు..

# జాతీయ ఓటర్ల దినోత్సవం విద్యార్థుల ర్యాలీ



**బషీరాబాద్, జనవరి 25 (జనం సాక్షి):** బషీరాబాద్ మండల కేంద్రంలో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం తహశీల్దార్ వై.వెంకటేశం ఆధ్వర్యంలో జరిపారు.ఈ సందర్భంలో భారత దేశంలో ప్రతి సంవత్సరం జనవరి 25వ తేదిన జాతీయ ఓటర్ల దినోత్సవంను జరుపుకుంటారు. ఓటు హక్కుపైనా,ప్రజా స్వామ్య వ్యవస్థపైనా ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కలిగించే విధంగా ఎన్నికల కమిషన్ కొన్ని ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతుంది. 2011 జనవరి 25న కమిషన్ ఫౌండేషన్ రోజును గుర్తించడానికి ప్రారంభమైంది. మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ అధ్యక్షతన జరిగిన భారత కేంద్ర మంత్రిమండలి సమావేశంలో ఈ చట్టం అమలులోకి వచ్చింది.18 సంవత్సరాల వయసు నిండిన యువతి, యువకులు ఎన్నికల రికార్డుల్లో పాల్గొనడానికి దరఖాస్తు చేసుకోవాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్.ఐ పి.శంకర్,జెడ్పిహెచ్ఎస్ బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు హిర్యా నాయక్,జెడ్పిహెచ్ఎస్ బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం.డి షారీఫ్,పాఠశాల ఉపాధ్యాయులు,రెవెన్యూ సిబ్బంది,విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు వరం సీఎం సహాయనిది

**ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**



**తలకొండపల్లి జనవరి 25(జనంసాక్షి):** అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలకు కార్పొరేట్ ఆస్పత్రులలో వైద్యం అందించాలనే ఉద్దేశ్యంతో సీఎం సహాయ నిధిని ప్రభుత్వం అందజేస్తుందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. తలకొండపల్లి మండలం గట్టిఇప్పలపల్లి గ్రామానికి చెందిన జి.ఆకాంక్ష(పవన్ కుమార్)అనారోగ్యానికి గురై హైదరాబాదులోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకుని ఆసుపత్రి ఖర్చుల కొరకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు.మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి రూ,60 వేల చెక్కును ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి శనివారం హైదరాబాదులోని తన నివాసంలో రాంపూర్ కాకి కృష్ణ,తో కలిసి జి.ఆకాంక్ష,కు అంద జేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కాకి శివ, సంపంగి, వెంకటేష్, పాల్గొన్నారు.

# 13వ వార్డు లో రూ.69 లక్షలతో అభివృద్ధి పనులు

**కార్పొరేటర్ రావు కోళ్ళ మాలతి నాగరాజ్**

**రాజేంద్రనగర్,జనవరి25(జనం సాక్షి) :** వార్డు ప్రజల అభివృద్దే ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తున్నానని 13వ వార్డు కార్పొరేటర్ రావుకోళ్ల మాలతి నాగరాజ్ పేర్కొన్నారు. శనివారం 13వ వార్డు పరిధిలోని సుమారు రూ.69 లక్షల తో వెస్టన్ కాలనీ, పార్కు, హిమగిరి నగర్ , చంద్రయ్య కాలనీలలో సిసి రోడ్డు లను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలన్నిటిని పూర్తిచేసి సిసి రోడ్లు, డ్రైనేజీ వీధి దీపాలు పార్కులు, కమ్యూనిటీ హాల్ అభివృద్ధి పనులు జరిపించామని, కాలనీలలో ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే అట్టి సమస్యలకు పరిష్కారం చూపుతామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు పరిధిలోని వివిధ కాలనీవాసులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చెయ్యండి





**హయత్‌నగర్, జనవరి 25 (జనం సాక్షి) :** మన్సూరాబాద్ డివిజన్ లోని శివారు ప్రాంతం హయత్‌నగర్‌లోని అసంతృప్తిగా కొనసాగుతున్న భూగర్భ డ్రైనేజీ ట్రంక్ లైన్ పనులను తొందరగా పూర్తి చేయాలని, నూతనంగా వివిధ కాలనీ లలో నిర్మించుకునేందుకు రూ: 4.00కోట్ల నిధులు, ఎస్సీ సబ్ ప్లాన్ లో రూ: 2.00 కోట్ల నిధులను మంజూరు చెయ్యాలని, కె.అశోక్ రెడ్డి (ఐఏఎస్ ) మేనేజింగ్ డైరెక్టర్ ని, హెచ్ఎండబ్ల్యూఎస్ అండ్ ఎస్ బి జలమండలి ప్రధాన కార్యాలయంలో జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఎన్నో నెల నుండి సి ఎస్ ఆర్ కాలనీ నుండి మొదలై అసంతృప్తిగా కొనసాగుతున్న డ్రైనేజ్ ట్రంక్ లైన్ పనులకు ఇంకా సరిపడా నిధులు కాంట్రాక్టు కేటాయించి తొందరగా పనులను పూర్తి చేసి శివారు ప్రాంతాలైన మా డివిజన్ లోని కాలనీలకు భూగర్భ డ్రైనేజ్ లైన్లను అందుబాటులోకి తేవాలని ఎండి కి వివరించామని అన్నారు.

నూతన భూగర్భ డ్రైనేజీ లైన్లను నిర్మించుకునేందుకు వివిధ కాలనీలో CSR కాలనీ, గాయత్రి నగర్ కాలనీ, పవనగిరి కాలనీ, ప్రియదర్శిని కాలనీ, షిరిడి సాయి నగర్ కాలనీ ( వీరన్న గుట్ట), రాజ రాజేశ్వరి కాలనీ,శివం హిల్స్, మిగతా కాలనీలకు నిధులు మంజూరు కొరకు అందజేసిన వినతి పత్రానికి సానుకూలంగా స్పందించారని అన్నారు.. ఎస్సీ సబ్‌ప్లాన్‌లో భాగంగా ఉన్న ఎన్నో సంవత్సరాల క్రితం నిర్వహించిన డ్రైనేజీ వ్యవస్థను పునరుద్ధరణ చెయ్యాలని పుకట్ బస్తీ(బృందావన్ కాలనీ), వివిధ కాలనీలకు వీరన్న గుట్ట (వీకర్ సెక్షన్) కాలనీ, మన్సూరాబాద్ (వీకర్ సెక్షన్) కాలనీ,(వీకర్ సెక్షన్) కాలనీలకు ప్రత్యేకంగా రూ: 2.00 కోట్ల నిధులను మంజూరు చెయ్యాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ కాలనీ సంక్షేమ సభ్యులు, బీజేపీ నాయకులు పారంద సాయి, సాయిరామ్ గౌడ్ పాల్గొన్నారు.



# ఘనంగా పద్మశ్రీ ప్రొఫెసర్ కాకర్ల శత జయంతి

### పాల్గొన్న నిమ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ నగరి బీరప్ప

**ఖైరతాబాద్, జనవరి 25 (జనం సాక్షి) :** కాకర్ల శత జయంతి ఉత్సవాలు రేడియాలజీ విభాగం ఆధ్వ ర్యంలో శనివారం నిమ్స్ హాస్పిటల్ లో ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథి గా నిమ్స్ డైరెక్టర్ డా. నగరి బీరప్ప మాట్లాడుతూ తాను ఒక సర్జన్ అ యినప్పటికీ ఎన్నో సర్జరీ సంబంధ విషయాలు, మెలకువలు నేర్చుకున్నానని, ఆయన ఎన్నో అం శాలను ముఖ్యంగా రేడియాలజీ సబ్జెక్టును ఆయ న ద్వారా నేర్చుకున్నానని చెప్పారు. ఆయన అనంతమైన విజ్ఞానం అబ్బురం అని చెప్పారు. ఆయన ఒక గొప్ప అడ్మినిస్ట్రేటర్ అని కొనియా డారు. ఈ సందర్భంగా పలువురు వైద్యులు ఆయన సేవలను శ్లాఘించారు. నిమ్స్ అభివృద్ధి కి కాకర్ల సేవలు అపూర్వం అని పేర్కొన్నారు. నిమ్స్ లో కాకర్ల విగ్రహాన్ని ప్రతిష్టించాలని పలువురు వక్తలు పేర్కొన్నారు.నిమ్స్ లో నిరంతర వైద్య విద్య అనే ప్రోగ్రాం ద్వారా అనేక కార్యక్రమాలు కాకర్ల ఆధ్వర్యంలో చేపట్టబడ్డాయన్నారు. ఎందరో నిమ్స్ విద్యార్థులు ఆయన మార్గదర్శకత్వం లో శిక్షణ పొంది దేశ విదేశాల్లో గొప్ప రేడియాలజిస్టులుగా పని చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిమ్స్ డీన్ డా.లీజా రాజశేఖర్, ప్రొ.జ్యోత్స్నా రాణి, డా.ఎన్.కవిత, డా.శ్రీదేవి, డా.సుబ్బలక్ష్మి, డా.సుచంద, డా.మార్త రమేశ్, ప్రజా సంబంధాల అధికారి సత్య గౌడ్, సొసై టీ ఆఫ్ ఇండియన్ రేడియోగ్రఫర్స్ అకాడమిక్ డైరెక్టర్ దామోదర నాయుడు, వైద్య అనుబంధ వృత్తి విజ్ఞాన కళాశాల ప్రిన్సిపాల్ శిరందాస్ శ్రీనివాస్ పాల్గొని కాకర్ల సేవలను కొనియా డారు. కాకర్ల కుటుంబ సభ్యులు డా.మధుసూదన్,సబిత, డా.సుశృత్, శోభ, పాల్గొన్నారు.


# నగరంలో నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన జాగల్

### విఐపిలకు బదులుగా వినూత్న రీతిలో స్టార్టప్ ఫౌండర్‌లచే ప్రారంభం



**ఖైరతాబాద్, జనవరి 25 (జనం సాక్షి) :** దేశంలోని ప్రముఖ లిస్టెడ్ బి టూ బి సాస్ ఫిన్‌టెక్ అయిన జాగల్ హైదరాబాద్‌లోని ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని వంశీరామ్ సువర్ణ దుర్గా టెక్ పార్క్(విఎస్ డి)లో తమ కొత్త కార్పొరేట్ కార్యాలయాన్ని ప్రారంభించి నట్లు జాగల్ వ్యవస్థాపకుడు, ఎగ్జిక్యూటివ్ చైర్మన్ డా. రాజ్ పి.నారాయణం ఒక ప్రకటనలో పేర్కొన్నా రు. ఆయన మాట్లాడుతూ ఈ కార్యాలయం ప్రపం చ కార్యకలాపాలు, ప్రధాన వ్యాపార విధులను మెరుగు పరచడానికి రూపొందించ బడిందని అన్నారు. జాగల్ ఎండీ, సీఈఓ అవినాష్ రమేష్ గోడింది మాట్లాడుతూ ఈ కొత్త కార్యాలయం వి నూత్నమైన రీతిలో సెలబ్రిటీ, విఐపికి బదులుగా రిబ్బన్‌లను బాగా తెలిసిన స్టార్టప్ అప్ ఫౌండర్ లైన రాజు వనపాల(వే 2 న్యూస్), రోహిత్ చెన్నమ నేని(డార్విన్‌బాక్స్), తరణ్ ఛబ్రా(నీమాన్స్), రాజీవ్ చిలక(గ్రీన్‌గోల్డ్ యానిమేషన్), సుబ్రామ్ కపూర్ (క్యూస్), సుందరి పాటిబండ(ఐ స్ప్రౌట్), మాన్సీ గాంధీ(డాక్టర్ సి), ఆదిత్య వుచి(మీడియామింట్), డా. రియాజ్ ఖాన్(నాసా హాస్పిటల్స్), సంజీవ్ తూరా(తూరా ఆస్ట్రేలియా పీటీవై), సత్యజిత్ కనేకర్, మనోజ్ యాదవ్ (ప్రిస్బెరీ), రాహుల్ రాసా(జిక్ జుక్)ల చేతుల మీదుగా ప్రారంభించినట్లు తెలిపారు.

### మంగాపురం కాలనీలో సర్దార్ తాండ్రపాపారాయుడు 268వ వర్ధంతి వేడుకలు



**అల్వాల్ జనవరి 25(జనం సాక్షి):** మంగాపురం కాలనీలో సర్దార్ తాండ్ర పాపారాయుడు 268వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. కాలనీ ప్రెసిడెంట్ రాకేష్ రావు ఆధ్వర్యంలో కాలనీవాసులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాకేష్ రావు మాట్లాడుతూ తాండ్రపాపారాయుడు జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. కార్యక్రమంలో కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అల్వాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పూర్తిస్థాయి సేవలు



**అల్వాల్ జనవరి 25(జనం సాక్షి):** అల్వాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పూర్తిస్థాయి ఆరోగ్య సేవలు అందుబాటులోకి వచ్చినట్లు అల్వాల్ కేంద్ర వైద్యాధికారి డాక్టర్ యాకేందర్ రెడ్డి తెలిపారు. ఈ అవకాశాన్ని అల్వాల్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. త్వరలోనే ప్రసూతి కేంద్రం కూడా ప్రారంభం కానున్నట్లు డాక్టర్ యాకేందర్ రెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శైలజ, సూపర్వైజర్ జగన్, అలాగే ఆరోగ్య సిబ్బంది అరుణ, మారియా, సంగీత, సృజన పాల్గొన్నారు.

# బంజారాలు అన్ని రంగాలలో రాణించాలి : రాముల నాయక్



**కాప్రా,జనవరి 26 (జనం సాక్షి ):** చర్లపల్లి సిరి గార్డెన్లో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్సీ సభావత్ రాములు నాయక్.. ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బంజారాలు అన్ని రంగాలలో రాణించాలని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్సీ రాము లు నాయక్ అన్నారు. 1952 జనవరి 30న మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి చేతులమీదుగా ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ప్రారంభమైందని, 72 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా తెలంగాణ వ్యాప్తంగా ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిం చేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఇప్పటికీ 20 జిల్లాల్లో ఆత్మీయ సమ్మేళనాలను పూర్తి చేశామని మిగతా 13 జిల్లాల్లో కూడా పూర్తిచేసి ఈ నెల 30న తెలంగాణ వ్యాప్తంగా వేడుకలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈనెల 30న అన్ని తండాలలో ఉదయం ఎనిమిది గంటల నుండి 10 గంటల మధ్య సేవాలాల్ జండాలను ఎగురవేయడంతో పాటుగా సేవా కార్యక్రమాలను కూడా చేపడుతున్నట్లు ఆయన చెప్పారు. అలాగే తండాలు మండల.. జిల్లా నూతన కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం మేడ్చల్ మల్కాజ్గిరి అధ్యక్షుడిగా ధీరావత్ శ్రీను నాయక్ ను ప్రకటించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి హాజరై మాట్లాడారు. ఇందిరా రాజీవ్ గాంధీల హయంలోనే తండాలు.. బంజారాల అభివృద్ధి జరిగిందన్నా రు. కాంగ్రెస్ ప్రభుత్వమే బంజారాల సంక్షేమానికి పాటుపడుతుంద న్నారు. ఐక్యంగా ఉండి హక్కులు సాధించుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో వలిగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ భీమా నాయక్, బాపు నగర్ మాజీ కౌన్సిలర్ కిషన్ రాథోడ్ గారు, ఆల్ ఇండియా బంజారా సేవాసం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ధీరావత్ శ్రీనివాస్ నాయక్, మహంకాళి టెంపుల్ చైర్మన్ ధీరావత్ శంకర్ నాయక్, మారుతి కాలనీ అధ్యక్షులు దిరావత్ శ్రీనివాస్ నాయక్, మేడ్చల్ జిల్లా కౌన్సిల్ నెంబర్ ఇస్లావత్ హరినాయక్, హనుమ నాయక్, దసరత్ నాయక్, మూడవ కిషన్ నాయక్, ధీరావ త్ లింగం నాయక్, బుక్య బీమా నాయక్, ధీరావత్ రెడ్డి నాయక్, ధీరావత్ లక్ష్మణ్ నాయక్, నరసింహ నాయక్ గంజి నాయక్ పకీర నాయక్, భాస్కర్ నాయక్ అరుణ బాయ్ వివిధ జిల్లాల నుండి గోర్ బంజారా నాయకులు తదితరులు పాల్గొన్నారు

# విష్యత్తు ఇంటిలిజెన్స్ ఆర్టిఫిషియల్‌దే





### ఇంటర్ నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో స్పేస్, సైన్స్ ప్రదర్శనలో నవజీవన్ రెడ్డి

**హయత్ నగర్, జనవరి 25 (జనంసాక్షి) :** హయత్ నగర్ డివిజన్ లోని హుడా సాయి కాలనీ కమిటి హాల్‌లో ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేసినా స్పేస్, సైన్స్ ప్రదర్శన కార్యక్రమం లో ముఖ్య అతిధులుగా స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, స్కూల్ చైర్మన్ ఆకాష్, డైరెక్టర్ సాంబశివ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ప్రస్తుతం ఉన్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏ ఐ), ఆటోమేషన్, రోబోటిక్ టెక్నాలజీతో తయారుచేసిన పరికరాలను పరిశీలించి వాటి పనితీరును విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ప్రాక్టికల్ నాలెడ్జ్ పెంపొందించే విధంగా ప్రతి స్కూల్లో కూడా ఇలాంటి స్పేస్, సైన్స్ ప్రదర్శనలు ఏర్పాటు చెయ్యాలని వారు అన్నారు. ఈ ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు వారు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. వీరికి భవిష్యత్తులో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో ఎంతో పురోగతిని సాధించా లని ఆకాంక్షిస్తున్నాము.

ఈ కార్యక్రమం ఇంటర్నేషనల్ ఢిల్లీ స్కూల్ ప్రిన్సిపాల్ అలేఖ్య, బీజేపీ మల్కాజ్గిరి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్, డివిజన్ ప్రెసిడెంట్ గంగాని శ్రీను, ప్రధాన కార్యదర్శి గోవింద చారి, కాలనీ వాసులు రవీందర్ రెడ్డి,జాలెందర్, తిరుమల్, విష్ణు, బీజేవైఎం ప్రెసిడెంట్ ప్రేమ్, పాఠశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.




# జాతీయ ఓటర్ దినోత్సవం అవగాహన ర్యాలీ

**రాజేంద్రనగర్,జనవరి24(జనం సాక్షి) :** జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా శనివారం రాజేంద్ర నగర్ మండలం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి ర్యాలీ నిర్వహించారు. ప్రజాస్వామ్యం కల్పించిన ఓటు హక్కును ఎన్నికల సమయంలో నిర్భయంగా వినియోగించు కోవాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాజేంద్ర నగర్ ఆర్. డిఓ, ఇఆర్ఓ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ 18 సం.లు నిండిన యువతి, యువకులు ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఇది రాజ్యాంగము కల్పించిన హక్కు అని ప్రతి సంవత్సరం జనవరి 25 రోజును జాతీయ ఓటరు దినోత్సవం గా జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. తహశీల్దార్ ఎ.ఇ.ఆర్.ఓ బొమ్మ రాములు మాట్లాడుతూ ఓటరు గా నమోదైన ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో ఉప తహశీల్దార్ రవి కుమార్, క్రాంతి కమార్, కళాశాల ప్రిన్సిపాల్ సుధారాణి సిబ్బంది పాల్గొన్నారు. రాజేంద్రనగర్ జిహెచ్ఎంసి ఉప కమిషనర్ రవికుమార్ కార్యాలయంలో మున్సిపల్ వివిధ శాఖల అధికారులు సిబ్బందితో కలిసి ఓటర్ దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేయించారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వినియోగించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత

### దుద్యాల తహసిల్దార్ కిషన్,డిప్యూటీ తహసిల్దార్ వీరేష్ బాబు



**బొంరాస్ పేట, జనవరి 25 (జనం సాక్షి):** ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఉన్న ప్రతి పౌరుడు ఓటు హక్కును వినియోగించు కోవాలని దుద్యాల తహసిల్దార్ కిషన్ నాయక్, డిప్యూటీ తహసిల్దార్ వీరేష్ బాబు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణంలో జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నవీన్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవ ర్యాలీ, అవగాహన సదస్సు






**హయత్ నగర్ :** ప్రభుత్వ డిగ్రీ కళాశాల లోని రాజనీతి శాస్త్ర విభాగం, జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్), జిహెచ్ఎంసి విభాగాల ఆధ్వర్యంలో 15వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఓటర్ అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీ లో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. సురేష్ బాబు, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ డాక్టర్ తిప్పర్తి యాదయ్య లు ప్రారంభించి ర్యాలీలో పాల్గొన్నారు. ర్యాలీ కళాశాల నుండి మదర్ డైరీ గేటు చౌరస్తా వరకు మానవహారంగా ఏర్పడి విద్యార్థినీ విద్యార్థులు అందరిచేత ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. కళాశాలలో ఏర్పాటు చేసిన ఓటరు నమోదు అవగాహన కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. సురేష్ బాబు అధ్యక్షతన వహించారు. సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ యువతి, యువకులు 18 సంవత్సరాలు నిండిన వారందరూ తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని, వివిధ ఎన్నికలలో నిజాయితీగా ఓటు వెయ్యాలని సూచించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్, ఈ ఆర్డి డాక్టర్ తిప్పర్తి యాదయ్య మాట్లాడుతూ భారతదేశంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమని, ప్రజాస్వామ్యం దాని భవిష్యత్తు ఓటర్ల భాగస్వామ్యం మీదనే ఆధారపడి ఉందని అన్నారు. యువతీ, యువకులందరూ ఓటర్లుగా నమోదు కావాలని, నిజాయితీగా ఓటు హక్కును ఉపయోగించుకోవాలని విద్యార్థిలకు వారు సూచించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సుజాత, హయత్ నగర్ తాసిల్దారు జానకి, డిప్యూటీ తాసిల్దారు నరేష్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్స్ శ్రీనివాస్ రెడ్డి, ఇందిరా, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ నరసింహ, రాజనీతి శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ శ్రీపతి నాయుడు, డాక్టర్ వి. నాగరాజ్ యాదవ్ , ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ యాదగిరి రెడ్డి, డాక్టర్ శారదా దేవి ఎన్ సిసి యాదయ్య, లైబ్రేరియన్ డాక్టర్ దుర్గాప్రసాద్, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ అనిత, అధ్యాపకులు డాక్టర్ శశిధర్, మల్లేష్, రమాదేవి, డాక్టర్ నాగేంద్ర, డాక్టర్ అపర్ణ చతుర్వేది, డాక్టర్ సుబ్రహ్మణ్యం, డాక్టర్ రమాదేవి, డాక్టర్ యాదగిరి, జయలక్ష్మి, వాలంటీర్లు, విద్యార్థిని విద్యార్థులు, లు పాల్గొన్నారు.

# క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసం : సురేష్ బాబు

**హయత్ నగర్, జనవరి 25 (జనం సాక్షి) :**
హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లోని ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో 76వ రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా కళాశాల విద్యార్థులకు క్రికెట్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సురేష్ బాబు ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులను క్రీడల తో విద్యార్థులకు శారీరక దృఢత్వంతో పాటు, మానసిక ఉల్లాసాన్ని కలగజేస్తుందని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. క్రీడల్లో పాల్గొన్న విద్యార్థులకు వారు అభినందనలు తెలియజేశారు. కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ అనిత మాట్లాడుతూ విద్యార్థులను ఎనిమిది టీములుగా విభజించి వారికి క్రీడలను నిర్వహించామని, కళాశాల విద్యార్థులు ఎంతో ఉల్లాసంగా, ఉత్సవ బరితంగా, ఆసక్తిగా క్రికెట్ ను



ఆడారని వారు అన్నారు. గెలుపొందిన విద్యార్థులకు మెడల్స్ బహూకరించడం జరుగుతుందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ కోఆర్డినేటర్ నరసింహ, శ్రీపతి నాయుడు, నాగరాజు, మధు, మల్లేశం, యాదగిరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీ ఎన్నిక ఏకగ్రీవం

### ఉపాధ్యక్షులు మొగులయ్య కన్మన్ కల్వ



**చౌడాపూర్, జనవరి25( జనం సాక్షి):** చౌడపూర్ మండల కేంద్రంలో కర్మన్ కల్వ గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ అధ్యక్షులుగా పండుగ నర్సింలు, ఉపాధ్యక్షులు మొగులయ్య, ప్రధాన కార్యదర్శి పెద్ద నరసింహులు, సంయుక్త కార్యదర్శి , కేశవులు, చౌడాపూర్ మండలం అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పరిగి అశోక్ మరియు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మొగులయ్య, మాట్లాడుతూ ఫిబ్రవరి 7న లక్ష డబ్బులు వెయ్యి గొంతుల కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గౌరవ అధ్యక్షులు చెన్నయ్య, ఉపాధ్యక్షులు చెన్నయ్య, శ్రీను, వెంకటేష్, గ్రామ కమిటీ సలహాదారులు చంద్రయ్య, ఆంజనేయులు, లింగం, ఆనంద్, నరేందర్ రాజు, చిన్నయ్య, సోషల్ మీడియా. అరవింద్, రమేష్, మరియు కమిటీ సభ్యులు. జైపాల్,రాజు రవి,గిరి,గోపాల్, ఎమ్మార్పీఎస్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# ఓటే ఆయుధం : శామీర్ పేట్ ఎమ్మార్వో యాదగిరి రెడ్డి

**శామీర్ పేట్ ( జనంసాక్షి )**
జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా శామీర్ పేట్ మండల కార్యాలయంలో అధికారులు ప్రతిజ్ఞ చేశారు. ప్రతి ఒక్కరు ఓటు హక్కుపై అవగాహన కలిగివుండాలని అధికారులు సూచించారు. నిజయితితో ఓటు



వేసి, సమాజ అభివృద్ధికి సహ కరించాలని ఎమ్మార్వో యాదగిరి రెడ్డి తెలిపారు. ఎంసి పల్లి మండలంలో ఎమ్మార్వో వెంకట నర్సిహ్మా రెడ్డి ఆధ్వర్యంలో ఓటు హక్కు పై అధికారులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



# వెంకటాపురం డివిజన్‌లో ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు సర్వే ప్రారంభం

**అల్వాల్ జనవరి25(జనం సాక్షి):**
మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు వెంకటాపురం డివిజన్‌లో 5,000 మందికి ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు కోసం సర్వే ప్రక్రియ ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో, స్థానిక కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ మున్సిపల్ కార్యాలయంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి,
వార్డ్ ఆఫీసర్ నారాయణకు వినతిపత్రం అందజేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సయ్యద్ మోసిన్, ప్రభాకర్, లోకేష్, రాజు, జెడి సహా పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. అర్హులైన వారందరికీ ఇండ్లు కేటాయించేందుకు సంబంధిత అధికారులతో కలిసి సమగ్ర ప్రక్రియ చేపడుతున్నట్లు తెలిపారు.



# మచ్చ బొల్లారంలో కొత్త వీధి దీపాల ఏర్పాటుకు శ్రీకారం

**అల్వాల్ జనవరి 25(జనం సాక్షి):** మచ్చ బొల్లారం 133 డివిజన్ పరిధిలో కొత్త వీధి దీపాల ఏర్పాటు వేగంగా కొనసాగుతోంది. భరస్పేట్ నుండి కౌకూర్ ప్రధాన రహదారితో పాటు శీతల్ ఎన్‌క్లేవ్, సురభి, ఫార్చ్యూన్ వ్యాలీ, ప్రియదర్శిని కాలనీలు మరియు భరత్ నగర్, భరస్పేట్, బ్రిందావన్ ఎన్‌క్లేవ్ హిందూ శ్మశాన వాటికల్లో 110 వీధి దీపాల అమరిక పూర్తయ్యింది. రేపటి నుండి ప్రెసిడెన్సీ, హెచ్ఎంటీ, మంగాపురం, సిటిజన్, శ్రీ సాయి సూర్య, సుందరం, శివం, రైల్వే ఎంప్లాయీస్, మా సంతోషి, రైల్ నగర్ కాలనీల్లో దీపాల ఏర్పాటును ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు సురేందర్ రెడ్డి, మల్లికార్జున్, వెంకటేశ్, కావిత, రాజేందర్ రెడ్డి, హరి, శివరాజ్ తదితరులు పాల్గొన్నారు. విద్యుత్ విభాగం నుండి ఎడీ రాఘుపతి రెడ్డి, ఏఈ లక్ష్మీబాయి ,సిబ్బంది హాజరయ్యారు.

# ఆదివారం మాంసం విగ్రహాలను అడ్డుకుంటారా

**బషీరాబాద్,జనవరి 25 (జనం సాక్షి) :**
ఆదివారం గణతంత్ర దినోత్సవం కావడం తో మాంసం దుకాణాలకు తెరుచుకుంటా యా మూతపాడుతాయా అనే సందేహంలో ముక్క లేకపోతె ముద్ద దిగాడు అనే రీతిలో మాంసం ప్రియులు మాట్లాడుకోవటం విశేషం.బషీరాబాద్ మండల కేంద్రంలో



గత కొన్ని సంవత్సరాలనుండి గణతంత్ర దినోత్సవ రోజున, స్వాతంత్ర దినోత్సవ రోజులను లెక్కచేయకుండా మాంసం విక్రయాలు కొనసాగిస్తున్నారు. గతంలో కొంతమంది విద్యా వంతుల పిర్యాదు మేరక ఒక శాఖ రంగంలో దిగి చాటుమాటున బేరం చేసి దొడ్డిదారిన విక్రయాలకు ఉచిత సలహాలు ఇచ్చింది. మరి ఆదివారం గణతంత్ర దినోత్సవం కావటంతో దీనిపై అధికారుల ఎలాంటి చర్యలు తీసుకుంటారో అన్ని విద్యావంతులు వేచి చూస్తున్నారు.

# రోడ్డు భద్రత నియమాలపై అవగాహన

**బొంరాస్ పేట, జనవరి 25 (జనం సాక్షి):**
మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో శనివారం రోడ్డు భద్రత నియమాలపై స్థానిక ఎస్సై అబ్దుల్ రావుఫ్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ హరిలాల్, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# బొంరాస్ పేట మండలంలో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

**బొంరాస్ పేట, జనవరి 25(జనం సాక్షి):**
మండల వ్యాప్తంగా శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవం ఆయా గ్రామాల్లోని పోలింగ్ బూత్‌లలో ఘనంగా నిర్వహించారు. ఆయా ప్రభుత్వ పాఠశాలలో



మానవహారం, ఓటరు దినోత్సవ ప్రతిజ్ఞ నిర్వహించారు. మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ శిరీష హాజరై మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఈనెల 30 వరకు రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోవాలి

### మండల వ్యవసాయ అధికారిని తులసి



బొంరాస్ పేట, జనవరి 25 (జనం సాక్షి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26 నుండి రైతు భరోసా పథకాన్ని అధికారికంగా ప్రారంభించ నున్న నేపథ్యంలో అర్హులైన రైతులకు సంవత్సరానికి రూ. 12,000 పెట్టుబడి సాయం అందించనుందని మండల వ్యవసాయ అధికారిని తులసి అన్నారు. ఒకటి జనవరి 2025 నాటికి నూతన పట్టాదారు పాసుపుస్తకాలు పొందిన రైతులు ఈనెల 30లోగా ఆయా క్లస్టర్ ఏఈఓలను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. రైతులు దరఖాస్తు చేసుకునేందుకు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా,అప్లికేషన్ ఫారం జిరాక్స్ అందజేయాలన్నారు. గతంలో రైతుబంధు పడుతున్న లబ్ధిదారులు ప్రత్యేకంగా రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదన్నారు. రైతులు తన బ్యాంకు ఖాతా వివరాలను మార్చుకునేందుకు అవకాశం ఉందని మండల పరిధిలోని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.